
శ్రీ శంభు ఫిలింస్

సమర్పించు



శ్రీకాకుళ

ఆంధ్రమహావిష్ణు కథ

నిర్మాత: దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి

దర్శకత్వం: ఎ.కె. శేఖర్



"శ్రీకాకుళ ఆంధ్రమహావిష్ణు కథ"

కథా సంగ్రహము

పూర్వకాలమున కృష్ణానదీ తీరమున వెలసిన శ్రీకాకుళ దేవుడు "ఆంధ్ర మహావిష్ణు"వనీ, ఆ దేవుడే ప్రప్రథమంగా ఆంధ్ర మహా సామ్రాజ్యం స్థాపించాడనీ పురాణ కథ వున్నది.

ఆ ఆంధ్ర మహావిష్ణువే శ్రీకృష్ణ దేవరాయలకు స్వప్నంలో సాక్షాత్కరించి 'ఆముక్త మాల్యద' కావ్యాన్ని తెలుగులో వ్రాయమని,

"తెలుగదేల యన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ............"

అని శాసించినట్లున్నూ వున్నది.

ఈ "ఆంధ్ర మహావిష్ణువే" "ఆంధ్ర నాయకుడనీ," "వల్లభ దేవుడ"నీ ప్రసిద్ధిగాంచినట్లున్నూ వున్నది.

ఆంధ్ర నాయకశతకము, వల్లభాభ్యుదయము అను కావ్యములు అతని చరిత్రను శ్లాఘించినవి. పూర్వకవులే గాక, అధునిక కవులుకూడా యీ విచిత్ర కథను వివిధరీతుల రచించు చున్నారు.

నిజముగా ఈశ్వరుడే పూర్వం ఆంధ్ర మహాసామ్రాజ్యమును స్థాపించెనా ? లేక—

"నా విష్ణుః పృథివీ పతిః" అను ఆర్యోక్తి ననుసరించి, తెలుగు ప్రజలు తమ తొలినాయకునికి ప్రేమాదరాలతో ప్రసాదించిన దేవ బిరుదమా ?

ఏమిటీ విడ్డూరం ?

యిది సంభవమా ?

కాని —

ఏ దేశంలో నైనా, ఏ కాలంలో నైనా లోకోద్ధారకులైన మహా పురుషులను సాక్షాత్తూ ఈశ్వరావతారములుగా ఆరాధించడం సహజము కదా!

ఇది రెండువేల సంవత్సరములనాటి కథ. ఆంధ్రదేశం చిన్నా భిన్నమై, బహు నాయకత్వంతో దిక్కుచెడి అల్లాడుతున్న రోజులవి.

నిశుంభుడనే నాగరాజు ఏకవీరుడు. రాజ్యకాంక్షతో పరవటిల్లి, తన కొల్లలతో తెలుగుదేశమును అల్లకల్లోలము చేస్తూన్నప్పుడు అతని దురాక్రమణను అరికట్టడానికి తెలుగు నాయకు లందరూ ఏకం కావాల్సి వచ్చింది.

శ్రీకాకుళాధీశుడైన సుచంద్ర మహారాజు "ఆంధ్రులు సాటి మానవుని అధికారాన్ని సహించలేరుగాని, దైవసంకల్పాన్ని పరమోత్సాహంతో శిరసావహిస్తార"ని ఎరిగినవాడు గనుక, తన రాజ్యాన్ని శ్రీకాకుళేశ్వరునికి సమర్పించి, యింక ఆ ఆంధ్ర విష్ణువే తెలుగు నాయకుడని చాటించాడు. ఈయన కుమారుడే వల్లభదేవుడు తెలుగు నాయకుల కెల్లరకు నాయకుడై తండ్రి సంకల్పాన్ని విజయవంతం చేసిన కథా నాయకుడు, మహాపురుషుడు, ఏకవీరుడు.

నాటి శ్రీకృష్ణుని వలెనే వీర శృంగార రసముల వెల్లివిరిసి, లీలాప్రాయముగా విజయములను సాధించి, శత్రువులను కూడ మిత్రులుగా చేసి దివ్యమహిమను చాటించినాడు.

"చిత్ర చిత్ర ప్రభావ! దాక్షిణ్యభావ!
ఆంధ్రనాయక! శ్రీకాకుళాంధ్రదేవ!
సారసంసారనాయక తారకాభిరామ!"

అని ప్రజలు కీర్తింప, సాక్షాత్తుదేవుడే అని ప్రసిద్ధిగాంచినాడు. ఆంధ్ర జాతికి గర్వకారణమైన ఈ మహా వీరపురుషుని అద్భుత చరిత్రయే ఈ చిత్ర కథ —

★

పాటలు

పాడినవారు : పి. లీల అండ్ కోరస్

జయహే - జయహే
జయ శ్రీకాకుళ దేవా! ॥జయహే॥
నవ తేజముతో నవ పథమున
మా జాతిని నడుపగ వెలసితివా! ॥జయహే॥
విషబుద్ధులతో విర విర వీగే
అసురుల మాయలు హరింతువా
నాగస్వరమున వేణువు నూదుచు
నాగుని తలపై నటింతువా ॥జయహే॥
లోక శాసనము నేకము సేయగ
శ్రీకాకుళమున వసింతువా
తెలుగు నాయకుల దేవుడ నేనని
వల్లభ బిరుదము గ్రహింతువా! ॥జయహే॥

పాడినవారు : ఎస్. జానకి, వసంత, స్వర్ణలత, అండ్ కోరస్

ఓ.... ....
ఓ హిరి - సాహిరి - ఓ
పెళ్ళి చూపులకు చక చక రారే
ప్రాణసఖి కోసం
సుందర వల్లభు వెతకాలి -
ఓ హిరి - సాహిరి - ఓ -
వీరం శాంతం శృంగారంగల
వరునే అరయాలి
ఒక శుభవార్తను తేవాలి -
ఓ హిరి - సాహిరి - ఓ
ఏ శోభలతో ఏ దేశంలో
వానిని గని నాడో
స్నేహం చేసుకు రావాలి

ఓ హిరి – సాహిరి – ఓ
చెలిని వరించే వసంతుడెవరో
తెలివిగ చూడాలి
చల్లగ పిలుచుకు రావాలి
ఓ హిరి – సా హిరి – ఓ

పాడినవారు: జానకి, ఘంటసాల

సుజాత : కుశలమా ? కుశలమా ?
కుశలమా ? కుశలమా ?
ఎటనుంటివో ప్రియతమా !
నీ విలాసము నీ ప్రతాపము
కుశలముగా సిరి సిరి.

సాకి : నను నీవూ నిను నేనూ
తనివి తీరగా తలచుకొనీ
నను నీవూ నిను నేనూ
తనివి తీరగా తలచుకొనీ
పెనగొను ప్రేమలు విరిసికొనీ
తనువులు మరచేమా.

వల్లభ : కుశలమా ? కుశలమా ?
ఎటనుంటివో ప్రియతమా
నీ పరువము నీ పరవశము
కుశలముగా సిరి సిరి

సాకి : కలలోనో మదిలోనో
పిలచినటుల నే వులికి పడి
కలలోనో మదిలోనో
పిలచినటుల నే వులికి పడి
ఉల్లము విసిరే వలపు గాలిలో
మెల్లగ కదిలేమా –

సుజాత : కుశలమా ? కుశలమా ? –
ఎటనుంటివో ప్రియతమా
నీ విలాసము నీ ప్రతాపము
కుశలముగా సిరి సిరి –

సుజాత : సాకి : కొలనెటనైనా కనుపించగనే
తలతువా నీ విజయేశ్వరినీ
కొలనెటనైనా కనుపించగనే
తలతువా నీ విజయేశ్వరినీ

వల్లభ : కలగానముతో నీ చెలి నే యని
నాలో నిలచితివే –

ఇద్దరు : కుశలమా ? – కుశలమా ? –
ఎటనుంటివో ప్రియతమా
కుశలమా ? –

పాడినవారు : ఎస్. జానకి

నే – రానంటినా ఓ మామయ్యా
ఒల్లినంత ఓలె నిచ్చి
తాళికట్టి యేలుకో గలనంటే
నే – రానంటినా ఓ మామయ్యా
హై టికడోం – టికడోం – టికడోం
కోరమీసం దువ్వి
వట్టి సైగతోనే సరిపెట్టక
మామయ్యా
ఏటికాడ తోటలోన
మేడ వేసి రా అంటే
నే – రానంటినా ఓ మామయ్యా
హై టికడోం – టికడోం – టికడోం
ఈలవేసి
ఈలవేసి తిరిగిచూడ

పిల్లి వలె యెనకజారక
మామయ్యా
మోరీలు కుమ్మరించి
మురిపెము తీరుస్తానంటే
నే - రానంటినా ఓ మామయ్యా
ఒల్లినంత ఓలె నిచ్చి
తాళికట్టి ఏలుకోగలనంటే
నే - రానంటినా ఓ మామయ్యా
హై టికడోం - టికడోం - టికడోం

పాడినవారు : పి. సుశీల, వసంత అండ్ కోరస్

ఓ సుమబాణ; ఓ పంచబాణ
ఒక బాణమైన వేయాలోయ్
యీ చెలిపై
యీ సఖిపై
నీ బాణ మహిమ చూపాలోయ్ ॥ఓ॥
చిలుక తేజిపైవచ్చి - చెఱకువిల్లు సారించీ
అరవిందం సంధించీ - నొసట సూటిగా వేయాలోయ్ ॥ఓ॥
అనంగ కౌశలమలర - అశోకమూని కంతాన
వసంత సేనా విభవముతో-చూతమూని హృదయాన ॥ఓ॥
కళలు విరియగా చూసి
తననె మరువగా చేసి
పుష్ప రథముపై మొగ్గలు వేసి
నవమల్లికతో పరవశింపగా ॥ఓ॥

పాడినవారు : ఎస్. జానకి

వల్లభా ! - ప్రియ వల్లభా !
వల్లభా ! ప్రియ వల్లభా !
నాలో వలెనే నీలోనూ

జిలిబిలి వూహలు సాగేనా
కలవరములు చెలరేగెనా ॥వల్లభా॥
అపుడే విరిసిన పూవులలో
గుప్పుమనే పరిశము వలె
బుగ్గల కావిరి తగిలేనా
సిగ్గులు సెగలై చెలగేనా ॥వల్లభా॥
చంద్రుని చూసిన సంద్రంలో
సందడి చేసే అలలవలె ;
కొల్లగ మమతలు లేచేనా
చల్లగ వలపులు వీచేనా ॥వల్లభా॥

పాడినవారు : ఎస్. జానకి అండ్ బాలమురళీకృష్ణ

ప్రవరుడు : హా దైవమా;
పాదలేపం కరగిపోయే
తిరిగి పోయే దారి తెలియ
ఇదేమి ?
మగువ పొలుపు! తెలుపు మారుతము
ఆహా! – ఎచట ? ఎవరు ?

వరూధిని : ఎవరది ?
కనులు చల్లనయె – నెలరాజా ?
మనసు కొల్లగొనె – వలరాజా ?
తనువు ఝల్లుమనె – ఋతురాజా ?
నెలరాజా ? – వలరాజా ? – ఋతురాజా ?

ప్రవరుడు : దారితప్పి వచ్చినాడ
ప్రవరాఖ్యుడ; విప్రుడ;
తెరవు వెరవు తెలిపి మగువ
నా దీవెనలందుకొనవ

వరూధిని : ఆఁ,
ప్రవరా ! ప్రియవరా !

అంతలేసి కన్నులున్న
జాణతనం తెలిసెలే ॥ప్ర॥
చిన్నదనీ కన్నెయనీ
వన్నెచిన్నెల మిన్నయనీ
ఒంటరిగా వున్నదనీ
పలుకరించు లావుగాక
వచ్చినదారే ఎరుగవా
అంతలేసి కన్నులున్న
జాణతనం తెలిసెలే ॥ప్ర॥

ప్రవరుడు : పాపం-శాంతం-పరనారీ
పరాఙ్ముఖుడనే పరనారీ
ననుపోనీయవె నా దారీ
పరనారీ సురనారీ

వరూధిని : అతిథి ! అతిథి ! అలసితివోయి
అతి సుకుమారా ! ఆగవోయి
పేరు వరూధిని
పేరు వరూధిని రంభలు హేమలు
అచ్చర లెల్లరు నా చెలులోయ్
నాచెలులోయ్ -
కంటికి విందుగ వస్తివిలే
పూజలందుకొని పోదువులే -
నా కనుగలువలె పూజాసుమములు
నా చిరునగవులె నీరాజనములు

ప్రవ : ఈ భక్తిచాలు వరూధినీ
కరుణించి ఇక నను పోనీ

వరూ : నిక్కము దాచగనేల
చిక్కెను నీకీ బాల
చొక్కగ జేయగరావా - సొం
పెక్కగ కౌగిలి నీవా-

ప్రవ : పరమ పవిత్రులూ విప్రులతో – నీ
వరుస సరసములు తగునా ?
పర ధర్మము మీరగ జనునా ?
విడు విడు విడుమిక నను లలనా :

వరూ : నిలు నిలు నిలు విప్రవరా :
బుసకొట్టే యౌవనం
వుసి కొల్పే పౌరుషం
చూడు చూడు నీ కోసం
వగలెల్లా సెగలాయె
ఇదె ఇదె ఇదె నా దేహం
అణు వణువూ తపియించె
తాళజాల తాళజాల ప్రవరా ;

ప్రవరుడు : హా ; శ్రీహరీ ;
ఇక ప్రమాద మెవరు రక్ష
నిన్ను గొల్చు భక్తుడ – ఓ
అగ్నిహోత్ర : వీతి హోత్ర ;
ఈ నారి గ్రహణము నిక
తప్పింపుము తప్పింపుము
హా ; అగ్ని దేవా ;

పాడినవారు : ఎస్, జానకి, బాల మురళీకృష్ణ

వల్లభ : వసంతగాలికి వలపులు రేగ
వరించు బాలిక మయూరి కాగా

సుజాత : తనువూ మనసూ వూగి తూగి
ఒక మైకం కలిగేనులే
యీ మహిమ నీదేనులే

వల్లభ : ప్రేమ తీరు యింతేనులే
యీ మహిమ నీదేనులే

సుజాత : రవంత సోకిన చల్లని గాలికి
మరింత సోలిన వసంతుడనగా

వల్లభ : తనువూ మనసూ వూగి తూగి
యీ లోకం మారేనులే
యీ మహిమ నీదేనులే

సుజాత : ఆహా బలే హాయిలే
యీ మహిమ నీదేనులే

వల్లభ : విలాసమాధురి వెన్నెల కాగా

సుజాత : విహార లీలలు విందులు కాగా –

వల్లభ : ఏకాంతంలో నీవూ నేనే

సుజాత : ఒక స్వర్గం కనుపించెలే

ఇద్దరు : యీ మహిమ నీదేనులే
ప్రేమ తీరు యింతేనులే
యీ మహిమ నీదేనులే

పాడినవారు : ఎస్. జానకి, ఘంటసాల

సుజాత : కుశలమా ? కుశలమా ?
ఎటనుంటివో ప్రియతమా
నీ విలాసము నీ ప్రతాపము
కుశలముగా సిరి సిరి–
నను నీవు నిను నేనూ
తనివి తీరగా తలచుకొనీ
పెనగొను ప్రేమలు విరిసి కొనీ
తనువులు మరచేమా

వల్లభ : కుశలమా ? కుశలమా ?
ఎటనుంటివో ప్రియతమా
నీ పరువము నీ పరవశము
కుశలముగా సిరి సిరి

సుజాత : కొలనెటనై నా కనుపించగనే
తలతువా నీ విజయేశ్వరిని

వల్లభ : కలగానముతో నీ చెలినే యని
నాలో నిలచితిలే –

సుజాత : కుశలమా ? కుశలమా ?
ఎటనుంటివో ప్రియతమా
కుశలమా ?

పాడినవారు : వసంత, మాధవపెద్ది సత్యం

సర్వజిత్తు : మోహన రమణుడ ముద్దుగ వస్తిని
తలుపు తీయవే భామా;
నను కళ్ళ జూడవే లేమా, ॥ మో॥

మకరిక : విసిగి విసిగి నా హృదయ కవాటము

సర్వజిత్తు : ఆఁ

మకరిక : విసిగి విసిగి నా హృదయ కవాటము
ఎపుడో మూత బడెనోయీ
అది ఇపుడు తెరువ రాదోయీ

సర్వజిత్తు : ప్రేమయనే తిరుతాళము చెవితో

మకరిక : ఆఁ ఆఁ

సర్వజిత్తు : ప్రేమయనే తిరుతాళము చెవితో
తెరువవచ్చునే భామా
ఆ తెరపు చూడవే లేమా

మకరిక : నే వచ్చిన పని అదే యైనా
నీ వుపదేశము వలదోయీ
నీ తెలివికి నీకు శలవోయీ

సర్వజిత్తు : వలపూ వగలూ బరువుగ తెస్తిని
తలుపు తీయవే భామా
ఆ విలువ తెలియవే లేమా

మకరిక : వలపూ వగలూ వాకిలిలోనే
ఒలక బోసి పోవోయీ
నీ విలువ తెలిసె లేవోయీ

సర్వజిత్తు : పోయెద కాశికి పోయిన రానిక
తలుపు తీయవే భామా
నా తలపు తెలియవే లేమా

మకరిక : వేయని తలుపే తీయ మనేవూ
ఎంతటి రసికుడవోయీ
నీకింత తెలివి ఎటదోయీ

పాడినవారు : మాధవపెద్ది సత్యం

సీ॥ కలువలు నీ కళ్ళు కమలమ్ము నీ మోము
శ్రీకారములవంటి చెవులు నీవి,
తామర తూడులే తరుణి నీ బాహువుల్
కంఠము శంఖమే కలికి నీది
నూగారు కన్నను లేగాను సన్నమై
సున్నయై పోయెనే అన్నుమిన్న
బుస బుస పొంగారు మిస మిసలాడు నీ
అవయవాలన్ని ఓ అబ్జనేత్రి

గీ॥ నీకు తగినట్టి పురుషుడ నేనె నిజము
నాకు తగినట్టి చిన్నిపొన్నారి వీవు
మనకు మనకిటు వ్రాసిపెట్టిన కతావ
పెళ్ళి చూపులకని మనకళ్ళు కలిసె.

పాడినవారు : మాధవపెద్ది సత్యం

నిన్నున్ మెచ్చగ నేనె చాలుదును మన్నీడా నికుంభేశ :
నీ కన్నుల్ రెండును సూర్యచంద్రుల వలెన్ గన్పట్టె
విష్ణుండవై మన్నున్ మిన్నును జేర్చి యేకముగ, పీక్మనేలు చున్నాడవు.
అన్ననా: అన్న: మంత్రి మహేంద్రజిత్తు సరే అయ్యారే పురే బాపురే.

పాడినవారు : ఎస్. జానకి

మ॥ జననాథుండగువాడు, సర్వ ధరణిన్ శాసించి, యే వేళలన్
నను పాలించెడువాడు. మంచిగుణమున్ రాజిల్లుటన్, దేవుడే
యని లోకంబు నుతించువాడు, మది నా ఆరాధనల్ మెచ్చు వా
డును, నీ నీడ వసించువాడునగు వీరున్, నా పతిన్ జేయుమా,

పాడినవారు : మాధవపెద్ది సత్యం

సీ॥ సుజన రక్షా దీక్ష విజయేశ్వరిని గొన్న
సాహసోదార లక్షణము - నూత్న
ధర్మము నెలకొల్ప ధైర్య శౌర్య పరాక్ర
మముల చాటించిన మధుర మహిమ
శత్రువేయని యిట్టే చంపక నన్ను మై
త్రీ ధర్మమున కట్టు దివ్య గుణము
అవతార పురుషుడవని నిన్ నిరూపించె
ఇంక నా ఆశీస్సు లివియె నీకు

గీ॥ "చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్య భావ,
ఆంధ్ర వల్లభ, శ్రీకాకుళాంధ్ర దేవ,
సార సంసార నాయక తారకాభి
రామ" యని కవుల్ వినుతింప ప్రబలు గాక
ధరణి నీ కీర్తి ఆచంద్ర తారకముగ.

★

టెక్నీషియన్సు

కథ, మాటలు, పాటలు	:	పింగళి నాగేంద్రరావు
సంగీతం	:	పెండ్యాల
నేపథ్య గాయకులు	:	ఘంటసాల. బాల మురళీకృష్ణ, జానకి, లీల, సుశీల, వసంత, స్వర్ణలత, మాధవపెద్ది సత్యం
కళ	:	తోట
నృత్యం	:	ఎ. కె. చోప్రా
ఎడిటింగ్	:	ఎం. యస్. మణి & కె. సత్యం
మేకప్	:	పీతాంబరం, భక్తవత్సలం, మాధవరావు, సత్యం, నారాయణ, శ్రీనివాసన్, వెంకటరత్నం.
కేశాలంకరణ	:	జోసెఫిన్ & కమల
దుస్తులు	:	టి. యన్. రామ్మూర్తి
స్టంటు	:	స్వామినాథన్
స్టిల్సు	:	సత్యం (జైహింద్ స్టూడియో)
సెట్టు ప్రోపర్టీ	:	సినీక్రాఫ్ట్సు
పబ్లిసిటీ	:	విజయా పబ్లిసిటీస్
పబ్లిసిటీ డిజైన్సు	:	ఎ. కె. గోపాల్
ప్రోసెసింగ్	:	విజయా లేబరేటరీ
స్టూడియో	:	వాహిని & శారదా
సౌండు	:	వి. శివరాం & వి. బి. సి. మీనన్

స హా య కు లు

డై రెక్షన్	:	ఎన్. డి. విజయబాబు, ఘంటసాల చిరంజీవి
కెమెరా	:	జి. బెంజమిన్
కళ	:	గోవింద్
ఎడిటింగ్	:	రామస్వామి, గోవింద్
నృత్యం	:	రతన్‌కుమార్ & సరోజ
మేకప్	:	కోటేశ్వరరావు & ఆదిశేషయ్య
ప్రొడక్షన్	:	పి. యస్. సి. నాగయ్య
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	:	ఆర్. రంగరాజన్
అసోసియేట్ డైరెక్టరు	:	ఆంజనేయశాస్త్రి
ఫొటోగ్రఫీ	:	యు. రాజగోపాల్
స్క్రీన్ ప్లే	:	డి. చౌదరి
దర్శకత్వం	:	ఎ. కె. శేఖర్
నిర్మాత	:	దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి



తారాగణం

రామారావు
రంగారావు
రేలంగి
లింగమూర్తి
జమున
గిరిజ
విజయలక్ష్మి
ఛాయాదేవి
బాలయ్య
మిక్కిలినేని
చదలవాడ
దగ్గుబాటి రాఘవయ్య
చౌదరి (గెస్టు)
జగ్గారావు
ప్రసాద్
దశరథ రామరెడ్డి
మల్లాది
సబితాదేవి
సూర్యకళ
సుమతి
తదితరులు............

శ్రీ శంభు ఫిలింస్ వారి

శ్రీకాకుళ

ఆంధ్రమహావిష్ణు

కథ

నిర్మాత: దగ్గుబాటి లక్ష్మీనారాయణ చౌదరి * దర్శకత్వం: ఏ.కె.శేఖర్

